# పిల్లనిస్తారూ? ✦ ✦ ✦

రచన : 'దేశిరాజు'

అప్పుడే పోస్టుమేన్ కేక. తలుపు తెరచి కర్టన్ తోసుకొని కార్డు అందుకున్నా. సలామ్ కొట్టి వెళ్ళిపోయాడు బంట్రోతు. ఐదక్షరాలతో వున్న కార్డు చదివేను. ఫక్కున నవ్వేను. ప్రతిధ్వనించింది. పకపకా నవ్వేను. కుర్చీలో కూర్చుని ఏమిటో అర్థంలేని రాత అనుకున్నా. టేబిల్ మీద అలావుంచి బాత్రూంలోకి వెళ్ళిపోయా...

స్వయంపాకం, చేతులు కాలేయి. కాని కమ్మగానే వున్నాయి. ఉషారుగా మజాగా బజాయించా. కార్డు ముక్కమీద ఐదు ముక్కలు— జ్ఞాపికి రాగా నవ్వలేక నవ్వేను.

ఏమిటో అర్థంలేని రాతలు. పోటురాతలు. భావకవులవ్యంగ్యరచనలు. భేష్!..భావకవీ! భావకవీ!...!! ఓ పిల్లకవీ...ఏమిటో రాతలు.

సిగరెట్టు పొగ మజా...పూలవాన సొగసు... అర్థంలేని రాతలు...ఐదుముక్కలు...యిస్తారూ? ఏమిటి యివ్వటం?. పిల్లని ఎక్కడేనుండి తేవటం. ఫక్కున నవ్వే.

చల్లగాలి...మెరుపుతీగ...జాజిపువ్వు వాసన. మలవం మత్తు...గులాబి రేకు...నిషా మత్తు...నీ పొత్తు...ఐదు ముక్కలు. యిస్తారూ?...పిల్లని... అరే. నవ్వు ఆపుకోలేక కడుపు చెక్కలయింది.

ఎవరేనా అర్థంలేక రాస్తారా అనిపించింది. ఒక పజిల్ వచ్చిందిరా దేవుడా అనుకున్నా...

భావకవుల వ్యంగ్యరచనలు చదివేను. అర్థం కాలేదు. పదిమంది దగ్గరా చదివి వినిపించా. చవట పెద్దమ్మా అన్న బిరుదు పుచ్చుకున్నా...

వీధిలో బండి...టకటక ధ్వని...చకచక నడక...దభీమని చప్పుడు. కేకముక్కలు అలా వుంచా...'బస్!...నువ్వా పెళ్ళి అయిందీ?' అడిగా... 'ఆ! అయింది. బాగా పెళ్ళి అయింది. ఒకచీర కొనిపెట్టలేక పోయారు.' అన్నారు శ్రీవారు. 'ఏం?...బాగా పెళ్ళి అయిందీ.'

'బాగా...ఒక మోసరు.'

ఇద్దరం లోపలికి నిషాలేని వూపులతో వెళ్ళాం.

'మనజానీ లేదూ...?' శ్రీ పలుకు.

'వుంద...' అన్నా.

'ఏది...?'

'వీధిలోకి ఆడుకుందికి వెళ్ళింది.'

'అలిసిపోదూ...'

'ఇంతిమాత్రం దానికే...'

'ఆ!...అసిలిలో వున్నప్పుడు కదలటమే కష్టం. పాపం పిలుచుకువస్తే మంచిది.'

'సరే.' అని తలుపుదగ్గరకు వెళ్ళా.

వీధిలో కుర్రాడు.

'ఏమండోయి...అందరూ మొగాళ్ళే...బ్రతికేరు...కట్నాలు పుచ్చుకోవచ్చు.' అని అరిచేడు.

ఫక్కున నవ్వే...అర్థం కాలేదు.

కార్డు జ్ఞాపకం వచ్చింది...తిరిగి చూపించా.

'సరే...ఆలోచిద్దాం...'

పిల్ల నిస్తారూ...! కార్డు జ్ఞాపకం గిరగిరా తిరిగింది...జానీకోసం వెళ్ళా.

ఆలా ఇగవై అడుగులు వేసి పక్కకు తిరిగి నూటిగా రెండున్నర నిమిషాలు నడిచేసరికి జానీ ముగ్గురుతో వుంది...ఒకరు తెలుపు...ఛాయ బాగానేవుంది...ఎరుపు మీద నలుపు...జుత్తు బాగానే వుంది...పూర్తిగా నలుపు అందరూ బాగానే వున్నారు.

అబ్బా!...లోకంలో జానీ మాతృస్థానం అలంకరించింది. జానీ నేనూ, చంటిది యింటికి చేరేం.

'ఎంత కష్టపడ్డాదో...మనం వుండికూడా సహాయం లేకపోయింది.' శ్రీ పలుకులు. నేను ఫక్కున నవ్వేను.

'జానీ ఎంత అదృష్టవంతురాలో చూడండి... మనకి లేకపోయింది.' శ్రీ కనుకొనల్లో నీటి చినుకులు.

'ఏమిటో అసూయ...నీలో గొడ్రాలుతనంగా వుండమంటావా.' అన్నా...

కార్డులో ముక్కలు గిరగిరామన్నాయి.

'ఏమిటో అర్థంలేని నవ్వు.' శ్రీ దమాయింపు...

'పిల్లనిస్తారూ.. !' అన్నా నవ్వుతూ.

కార్డుమీద అక్షరాలు నా హృదయంలో ప్రతిధ్వనించాయి...

మొన్న జయ.' నా స్నేహితురాలు సెంట్రల్ సేషన్ దగ్గర మా జానీని చూచి 'ఈమాటు కుక్క పిల్ల నిస్తారూ?' అన్నది...

అదేయిది...